





**క్రైమ్ కౌంటర్ న్యూస్...** కొన్ని దశాబ్దాలకు పైగా మానవ సమాజంపై పెను ప్రభావం చూపిస్తున్న హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిని మరియు మాదకద్రవ్యాలు వినియోగంవలన ప్రభావం వినియోగంయువతపై చాలా తీవ్రంగా చూపిస్తుందని వారు భవిష్యత్తు నాశనం చేస్తుందని ఈ రెండు రుగ్మతలను సమాజం నుండి తరిమి వేయాలంటే కేవలం క్షేత్రస్థాయి వరకు వీటి వల్ల కలుగు నష్టాలు, కలిగే ప్రాణహాని గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఇందులో స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వము సమాజంలో ప్రతి పౌరులు భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు కొరిసపాడు మండలం పి.గుడిపాడు గ్రామానికి విచ్చేసిన మంత్రి రవికుమార్ ను హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పి. యూ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మర్యాద పూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం (దిషా) హెల్ప్ టి ఐ మేదరమెట్ల ఆధ్వర్యంలో ఆగస్టు 12 తారీకు నుండి అక్టోబర్ 30 వరకు జరిగే ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి అవగాహన కార్యక్రమాల యొక్క లక్ష్యాన్ని మంత్రి వివరించడం జరిగినది అంతేకాకుండా ఐఇసి క్యాంపెన్లో భాగంగా సమగ్ర ఆరోగ్య ప్రచార రథం ఎల్ఈడి క్యాంపు కూడా వివరించడం జరిగినది ఎల్ఈడి లో ఏం ప్రదర్శన జరుగుతాయో మంత్రి వివరించడం జరిగినది, వెంటనే స్పందించిన మంత్రివెంటనే స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ఈ సమగ్ర ఆరోగ్య ప్రచార రథం ఎల్ఈడి చాలా ఉపయోగకరమని అద్దంకి ఏం సి చైర్మన్ వరగాని పద్మావతి కొరిసపాడు తాసిల్దార్ జి వి సుబ్బారెడ్డిని గ్రామ ప్రజలకు మీరందరూ ఈ ఎల్ఈడి సమగ్ర ఆరోగ్య ప్రచార గ్రామంలో ప్రతి ఇంటికి సమాచారాన్ని చేరవేసి హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు లేని గ్రామంగా, మదకత ద్రవ్యాలకు బానిసలు కానీ గ్రామంగా తీర్చిదిద్దాలని తగు సూచనలు మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ అవుట్ ఇచ్ వర్కర్ ఆర్ కృష్ణవేణి, ఏఎన్ఎం రాధమ్మ గ్రామ ప్రజలు వెలుగు డిఆర్డిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

## సమస్యలను పరిష్కరించాలి! సబ్ కలెక్టర్ హిమ వంశీ



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సబ్ కలెక్టర్ హిమ వంశీ అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయల చుట్టూ ప్రజలను తిప్పుకోకుండా చూడాలని చెప్పారు. ప్రతి అర్జీని నిశీ తంగా పరిశీలించి సంబంధింత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కార దిశగా చే పట్టాలని అన్నారు. పలు సమస్యలను గురించి అర్జీ దార్లులు వచ్చారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** ఎస్ఐ బి. బి. మహేంద్ర కు రాబడిన సమాచారం మేరకు కోవూరు గ్రామ శివారులో పాత అంగన్వాడీ భవనం లో పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకొన్నారు.వారి వద్ద నుండి రూ.6450/- లు, 6 సెల్ ఫోన్లు లను సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఆయన చెప్పారు.

## ధ్వజస్తంభం విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానం



**ఉలవపాడు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**మండలం లోని అలాగాయ పాలెం లో శ్రీ హనుమాన్ లక్ష్మణసీతా సమేత కోదండరామచంద్ర స్వామి వారి ధ్వజస్తంభం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైసార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యదవ్ ని ఆహ్వానించారు. ఆయన వెంట మండలం, అలాగాయపాలెంనాయకులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా...** మార్కాపురం మున్సిపాలిటీ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వారి సమస్యలు పరిష్కరించాలని నవంబర్ మూడో తారీఖున నిరవర్ధిగా సమ్మె చేయాలని పూల సుబ్బయ్య భవన్ ఏఐటీయూసీ ఆఫీసు నుండి ర్యాలీగా మున్సిపల్ కమిషనర్ వద్దకు సమస్యలతో కూడిన వినీత్ పత్రం సమర్పించినది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి వేతనాలు పెంచలేదు కార్మికులు రిటైర్మెంట్ అయితే వారి పిల్లలను ఉద్యోగంలో వేసుకోవాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మున్సిపల్ వర్కర్లకు కొబ్బరి నూనె సబ్బులు ఇవ్వాలని డైలీ వేజెస్ కార్మికులకు అవుట్ స్పోర్ట్స్ కార్మికులుగా తీసుకోవాలని పర్మినెంట్ కార్మికులు వారి సమస్యలు పరిశీలించాలని కార్మికులకు పనిముట్లు వెంటనే ఇవ్వాలని 15 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇన్చార్జి కమిషనర్ ఏ ఈ గారికి ఇచ్చినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అందే నాసరయ్య షేక్ ఖాసిం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి టి హరిబాబు జి రామయ్య వెంకటయ్య మహిళా కార్మికులు పాల్గొన్నారు.....

## కర్నూలు జీఎస్టీ ఉత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



ఈ నెల 16వ తేదీన కర్నూలులో అత్యంత వైభవంగా జరగనున్న జీఎస్టీ ఉత్సవ సభ సన్నాహకాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశం సోమవారం జరిగింది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమావేశంలో పాల్గొన్నారు.సమావేశానికి మంత్రులు పొంగూరు నారాయణ ,గొట్టిపాటి రవికుమార్ , అనగాని సత్య ప్రసాద్ , పయ్యావుల కేశవ్ బీసీ జనార్ధన్ రెడ్డి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , సహచర శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులతో కలసి సభ విజయవంతం కావడానికి అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, అతిథుల సదుపాయాలు, ప్రజా రాకపోకల సమన్వయం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.అనంతరం, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సభా ప్రాంగణంలోని ఏర్పాట్లను సహచర శాసనసభ్యులు , ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పరిశీలించారు.

## నూరుశాతం ఉద్యోగాలు ఆదివాసీలకే ఇవ్వాలి

చింతూరు, అక్టోబరు 13 మన్యంలో నూటికి నూరుశాతం ఉద్యోగ అవకాశాలు స్థానిక ఆదివాసీలకే కేటాయించాలని ఆదివాసీలు డిమాండ్ చేశారు. సోమవారం చింతూరులో భారీ వర్షంలోను ర్యాలీగా ఐటీడీఏ వద్దకు చేరుకుని ముట్టడించారు. కొద్దిరోజులుగా ఆదివాసీ నిరుద్యోగులు మండలంలోని ఆదివాసీ గ్రామాలు పర్యటించి జీవో నెం.3 తొలగిం పుతో ఆదివాసీ నిరుద్యోగులకు జరిగిన నష్టంపై వివ రించారు. అదేదశలో తమ డిమాండ్లు సాధించుకోవడా నికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సి ఉందని నిరుద్యోగులు ఊరూరా పర్యటించి సమావేశాలు, సభలు నిర్వహించి ఆదివాసీలకు అవగాహన కల్పిం చారు. ఈ మేరకు సోమవారం ఐటీడీఏ ముట్టడి కార్య క్రమానికి ప్రతి ఆదివాసీ స్వచ్ఛందంగా తరలిరావా లని కోరగా పలు ఆదివాసీ సంఘాలు మద్దతునిచ్చా యి. జోరున వర్షం కురుస్తున్నా వెనకడుగు వేయకుం డా ర్యాలీ, ముట్టడి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ నాయకులు మన్యం లో నూటికి నూరు శాతం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఆదివాసీ యువతకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి మన్యం లో స్థానిక ఆదివాసీలకే అవకాశం కల్పించాలని, మన్యంలో గిరిజనేతరుల అక్రమ కట్టడాలను కూల్చి వేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ నాయకులు మడివి నెహ్రూ, అప్పల నర్స్, సీసం సురేష్, జల్లి నరేష్, కుంజా శ్రీను, ఉయిక రాంప్రసాద్, కారం సాయి బాబు, పొడియం రామకృష్ణ, మడివిరాజు పాల్గొన్నారు.



## కొలువుదీరారు! పాఠశాలల్లో విద్యార్థులకు బోధన

సాలూరు రూరల్, అక్టోబరు 13మెగా డీఎస్సీలో కొలువు సాధించి, శిక్షణ పొందిన కొత్త గురువులు సోమవారం విధుల్లో చేరారు. తమకు కేటాయించిన పాఠశాలల్లో బాధ్యతలు స్వీకరించారు. తొలిరోజు విద్యార్థులకు పాఠాలు బోధించి తమ కలను సాకారం చేసుకున్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని 34 మండలాల్లో అన్ని మేనేజ్‌మెంట్‌ల్లో మొత్తం 578 మంది పోస్టింగ్‌లు పొందారు. కాగా 266 ఎస్జీటీలు, పాఠశాల సహాయకుల విభాగంలో సోషల్ స్టడీస్ 67, ఫిజిక్స్ 56, బయాలజీ 36, గణితం 33, తెలుగు 14, హిందీ 14, ఆంగ్లం 30, ఫిజికల్ డైరెక్టర్ 62 పోస్టులకు సంబంధించి కొత్త గురువులకు పాఠశాలలను కేటాయించారు. నిర్ణీత వ్యవధిలో పరీక్షలు నిర్వహించి, పోస్టింగ్‌లిచ్చిన సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు.జిల్లాకు కొత్తగా 200 మంది టీచర్లు

పార్వతీపురం అక్టోబరు 13 జిల్లాలో కొత్తగా 200 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. వారిలో 97 మంది స్కూల్ అసిస్టెంట్లు, 103 మంది ఎస్‌జీటీలు ఉన్నారు. బలిజిపేట మండలంలో 17 మంది, గుమ్మలక్ష్మీపురంలో ఒకరు, గరుగుబిల్లిలో 17, జియ్యమ్మ వలసలో 16, కొమరాడలో ఐదుగురు , కురుపాంలో ఒకరు, మక్కువలో 11 , పాచిపెంటలో 21, పార్వతీపురంలో నలుగురు, సాలూరులో 10, సీతానగరంలో ఇద్దరు చొప్పున స్కూల్ అసిస్టెంట్లు విధుల్లో చేరారు. బలిజిపేటలో ముగ్గురు, గుమ్మలక్ష్మీపురంలో 17 మంది, గరుగుబిల్లిలో ఒకరు, సీతానగరంలో ఒకరు జియ్యమ్మవలసలో ఐదుగురు, కొమరాడలో నలుగురు, కురుపాంలో 18 , మక్కువలో ఒకరు, పాచిపెంటలో ఏడుగురు, పార్వతీపురంలో 15, సాలూరు 29 మంది చొప్పున ఎస్‌జీటీలు పాఠశాలల్లో బాధ్యతలు స్వీకరించారు.

ప్రభుత్వానికి ధన్యవాదాలు

చెప్పినట్టే సీఎం చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీ ప్రకటించి 150 రోజుల్లో ఉ



ద్యోగమిచ్చారు. నేను గుమ్మలక్ష్మీపురంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల భద్రగిరిలో తెలుగు టీజీటీగా ఉద్యోగంలో చేరాను. ఐదో తరగతి విద్యార్థులకు బోధించాను. నా ఉద్యోగ కల సాకారమైనందుకు ఎంతో సంతోషంగా ఉంది. కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు.

– బూరగాన దుర్గాప్రసాదరావు, టీజీటీ, భద్రగిరి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల 2021లో హిందీ పండిట్ శిక్షణ పొంది డీఎస్సీ కోసం ఎదురు చూసినా ఫలితం లేకపోయింది. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించి చెప్పినట్టే తక్కువ వ్యవధిలో పోస్టింగ్ ఆర్డర్ ఇచ్చారు. నేను అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో టీజీటీ హిందీ టీచర్‌గా కొలువు పొందాను. నా కల సాకారమైంది. నా తల్లిదండ్రుల ఆశలు ఫలించాయి. సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రి లోకేశ్‌కు రుణపడి ఉంటా.

